కేంద్ర మంత్రికి కలెక్టర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి కార్యాలయంలో కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కలెక్టర్‌కు శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఇంకా అవసరమైన చర్యలు చేపట్టి పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. దీనికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడించారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌కు పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- తణుకు: ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్‌కు పలువురు ప్రముఖులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో తణుకు పట్టణ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మారిశెట్టి శేషగిరి, రాష్ట్ర నాయకులు సీతారాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. రవిశంకర్, పట్టణ కిల్లి బీడీ వర్తక సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, పలువురు పుర ప్రముఖులు, సేవా సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

కలెక్టర్‌కు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు

విశాలాంధ్ర- ఏలూరు: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నిర్దేశిత లక్ష్యాలను సాధించి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ముందువరసలో ఉంచేలా పనిచేద్దామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా అటవీశాఖాధికారి పి.వి. సందీప్ రెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తూ జిల్లాను అభివృద్ధిపథంలో నిలుపుదామన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, ఏపిఈపీడిసిఎల్ ఎస్ఈ పీ.సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, ఏపిఎంఐపి అధికారి ఎస్. రామ్మోహన్, నగరపాలక కమిషనరు ఎ.భానుప్రతాప్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం వెంకటరావు, డిఆర్‌డిఎ పిడి అర్.విజయరాజు, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. వారందరికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కృతజ్ఞతలు చెప్పారు.

ప్రజలందరికీ కలెక్టర్ చదలవాడ నాగరాణి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం: గురువారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దారులు, సిబ్బంది, అనధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికి కలెక్టర్ చదలవాడ నాగరాణి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నూతన సంవత్సరం వేళ అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లి విరియాలని, ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరారు. పాడిపంటలతో రైతులు ఆర్థికంగా ఎదగాలని, పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. సమాజంలో మంచి పౌరులుగా, వ్యక్తులుగా ఎదిగి పుట్టిన గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి సేవలు అందించాలని కలెక్టరు చదలవాడ నాగరాణి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

జిల్లా ఎస్పీని కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర- ఉండి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అద్నన్ నయీమ్ అస్మి , స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కనుమూరి రామకృష్ణం రాజును, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజును, జనసేన పీఏసీ సభ్యులు వేగేశ్న సూర్యనారాయణ రాజు(కనకరాజు సూరి) వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి పివిఎల్ నరసింహ రాజును సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, జిల్లా సమితి సభ్యులు కర్రి సూరిబాబు, కోన గొల్లయ్య, పత్తివాడ గణపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ననపాల శ్రీను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతికి ముస్తాబవుతున్న రోడ్లు

మరమ్మతులు చేపట్టిన ఆర్ అండ్ బి.

విశాలాంధ్ర -ఉండి : నూతన సంవత్సరంలో సంక్రాంతికి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు ముస్తాబవుతున్నాయి. ఉండి నియోజకవర్గంలోని గ్రామీణ, రాష్ట్రీయ, జాతీయ, రహదారులకు మరమ్మతులు (గుంతలు పూడ్చే) కార్యక్రమం చేపట్టారు. ఉండి గణపవరం రాష్ట్రీయ రహదారి రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ఎండగండి, ఉప్పులూరు రహదారి ఇప్పటికే పూర్తయ్యింది. మహాదేవపట్నం గ్రామంలో మరో మూడు లింక్ రోడ్లు పనులు శరవేగంగా సాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురాం కృష్ణంరాజు ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పండుగకు ముందే గ్రామీణ రాష్ట్రీయ జాతీయ రహదారులు నియోజకవర్గంలో ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖకు ఆదేశాలు ఇవ్వటం ఆదేశాలను పరిగణలోనికి తీసుకుని ఆర్ అండ్ బి శాఖ ఎక్కడికక్కడే గొంతులను పూడుస్తూ మరమ్మత్తు పనులు శరవేగంగా పూర్తి చేసే పనుల్లో నిమగ్నమైంది.

ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర- తణుకు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణకు కూటమి నాయకులు టిడిపి నాయ కులు, కార్యకర్తలు అభిమానులు వివిధ శాఖల అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు అభిమానులకు పుర ప్రముఖులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబాల్లో ఆనందం సంతోషంతో పాటు కోరుకున్న కోరికలు అన్ని సిద్ధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ప్రమాదరహిత జిల్లాగా ఏలూరు

- రహదారి నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలి
- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను ప్రారంభించి, వాల్‌పోస్టర్లను విడుదల చేసిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరికి రహదారి భద్రతపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై ముద్రించిన వాల్ పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. రోడ్డు ప్రమాదాల ద్వారా ఏటా వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఎందరో క్షతగాత్రులవుతున్నా రన్నారు. ఎన్నో కుటుంబాలు ఛిద్రమవుతున్నా యన్నారు. రహదారి నియమాలపై సరైన అవగాహన లేకపోవడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం, వంటి కారణాలతో రహదారి ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. రహదారి నిబంధనలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించి సురక్షిత ప్రయాణం చేసేలా ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలు, పాఠశాలల్లో రహదారి భద్రత, నిబంధనలపై అవగాహన కల్గించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిఓ శేఖర్, ఎంవిఐలు భీమారావు, విఠల్ , జగదీశ్, స్వామి, ప్రజ్ఞ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లా యీస్ యూనియన్ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో మూడో రోజు గురువారం విధులు బహిష్కరించి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు జంపన వెంకట రమణరాజు, మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని శానిటరీ వర్కర్లకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వలన ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. ఆకలితో విధులు నిర్వర్తించాలంటే కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కాంట్రాక్టర్ శానిటరీ కార్మికులకు బకాయి పడ్డ మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విధులు బహిష్కరించడంతో పాటు , యూనియన్ నిర్ణయించే ఆందోళన కార్యక్రమంలో పూర్తి స్థాయిలో పాల్గొంటామని హెచ్చరించారు. కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల వేతనాలు విడుదల అయ్యేంతవరకు కార్మికులు విధుల్లోకి వెళ్ళరని , రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతున్న కార్మికులకు క్రమ పద్ధతిలో వేతనాలు ఇవ్వకపోవడం కాంట్రాక్టర్‌కు పరిపాటి అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, చల్లాలి, సత్యవతి, కృష్ణవేణి, అనసూయ, మేరీ, సర్వేశ్వరరావు, దుర్గారావు, వేముల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిస్సహాయస్థితిలో వున్న వారికి అండగా ఉంటా : నడిపల్లి కిషోర్

విశాలాంధ్ర - చాట్రాయి : నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాల వారికి నిత్యం అండదండగా ఉంటానని ప్రముఖ వ్యాపారి నడిపల్లి కిషోర్ విశ్వాసం వ్యక్తం చేశారు. చాట్రాయి మండలం చనుబండ గ్రామంలోని తన నివాసంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వస్త్రదానం అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా నిస్సహాయ స్థితిలో ఉన్న వయోవృద్ధులకు నిరుపేదలకు రెండు పూటలా భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మానవసేవే మాధవ సేవగా తాను ముందుకు వెళుతున్నాను అన్నారు. తన వంతుగా తాను చేయగలిగినంత సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - ఏలూరు: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజుని భీమవరంలోని తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఆయనను కలిసిన వారిలో పలువురు వైసిపి కార్యకర్తలు, ఇతర పార్టీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

రామరాజును కలిసిన నిడమర్రు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నిడమర్రు: పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజును గురువారం భీమవరంలోని టిడిపి కార్యాలయంలో నిడమర్రు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు గఫర్ ఖాన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం జిల్లా తెలుగు యువత కార్యదర్శి మొహమ్మద్ గఫార్ ఖాన్, ఆక్వా బోర్డు డైరెక్టర్ మహమ్మద్ నూరుద్దీన్(మజీద్), జాకీర్ , పేపేటి శ్యామసుందరం పాల్గొన్నారు.

గుత్తేదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఉగాది నాటికి పీఎంఏవై 1.0 క్రింద 11,846 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఆప్షన్ -3 ఇళ్ళ నిర్మాణాలపై సంబంధిత గుత్తేదారులతో, పీఎంఈవై 1.0 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏవై 1.0 ఆప్షన్ -3 ఇళ్ళ నిర్మాణాలలో అజాయ వెంచర్స్ ఎల్.ఎల్.పి వారు 2025 డిసెంబర్ నాటికి 1,780 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉండగా కేవలం 7 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత లక్ష్యంలో పూర్తి చేయకుండా పూర్తి అలసత్వం వహించిన అజాయ వెంచర్స్ గుత్తేదారునికి ఇళ్ల నిర్మాణాలకు మ్యాప్ చేసిన డివిజన్‌లలో పోలీస్ కేసులను నమోదు చేసినట్టు వెల్లడించారు. సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్క పేదవారి కల అన్నారు. దీనిని నెరవేర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారి, గుత్తేదారునిపై ఉందన్నారు. ఇంత బాధ్యత రాహిత్యంగా ఉంటూ పేదల ఇళ్ల నిర్మాణాలలో తీవ్ర జాప్యం క్షమించరానిదన్నారు. మిగతా గుత్తేదారులకు కేటాయించిన ఇళ్ల నిర్మాణాలను నిరీ?త లక్ష్యంలో పూర్తిచేసి అప్పగించాలని ఆదేశించారు. పీఎంఏవై 1.0 లో వివిధ కేటగిరీల కింద జిల్లా మొత్తం 56,210 గృహ నిర్మాణాలు మంజూరు కాగా ఇప్పటివరకు 36,052 గృహ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. ఉగాది నాటికి 11,846 ఇళ్ల నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. వీటిలో ఆప్షన్ త్రీ కింద 5,080, సొంత స్థలము కలిగిన వారు 677, లేఔట్లలో 6,089 ఇళ్ళు మొత్తం 11,846 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఉగాది నాటికి ఎట్టి పరిస్థితుల్లో 11,846 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని నూరు శాతం పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఇళ్ల నిర్మాణాల గుత్తేదారులు, వారి ప్రతినిధులు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం వేడుకల్లో న్యాయమూర్తులు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ గురువారం ప్రత్యేక ఉపకారాగారాన్ని సందర్శించి ముద్దాయిల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముద్దాయిలందరికీ న్యాయవాది ఉన్నారా లేరా వాకబు చేసారు. న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేకపోతే సంస్థ తరపున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ముద్దాయిలు మనస్సాక్షికి భయపడాలని, జైలు నుండి బయటకు వచ్చి సత్ప్రవర్తనతో సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షించారు. ముద్దాయిలతో నూతన సంవత్సర కేకును కోయించి కేకను, పండ్లను పంచిపెట్టారు.సివిల్ జడ్జి ఎం.సుధారాణి భీమవరం మండలం తాడేరు గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు స్థానికంగా వున్న ప్రేమాలయం వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులతో నూతన సంవత్సర వేడుకల్లో పాలు పంచుకున్నారు.1వ అదనపు సివిల్ జడ్జి పి.హనీష బి.సి.కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని సందర్శించి బాలికలతో నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉచిత న్యాయవాదులు పి.అంబేద్కర్, బి.సురేష్ కుమార్, బి.లోకేశ్వరరావు, కె.జ్యోతి, ఎస్.సుధీర్, ఎం.బి.భవాని, జైలు సూపరింటెండెంట్ డి.వెంకటగిరి, వృద్ధాశ్రమ నిర్వాహకులు లక్ష్మీనారాయణ రాజు, వసతిగృహ వార్డెన్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషనర్ సభ్యులు లక్ష్మి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి జన్మదిన వేడుకలు ఆమె స్వగ్రామమైన కొయ్యలగూడెం మండలం బిల్లిమిల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి. గిరిజన సంఘాల వారు, గిరిజన గ్రామాల ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు ఆమెను ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. 2026వ సంవత్సరం జనవరి ఒకటో తారీకు నూతన సంవత్సరం కావడంతో ఆమెను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, చెరుకూరి రమ్య, బొబ్బర చిన్నరాజు, ఉప్పాడ పెద్దిరెడ్డి, చిటికెన తిలక్, పోలా రామకృష్ణ, గుడపాటి హర్ష, ఆకుమర్తి సురేష్, చిడిపి రవి, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ఉంటా : మోరంపూడి



విశాలాంధ్ర - చాట్రాయి : అన్నదాతలకు అనునిత్యం అండగా ఉంటానని చనుబండ పిఏసిఎస్ చైర్ పర్సన్ మోరంపూడి శ్రీనివాసరావు విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా చాట్రాయి మండలం చనుబండ పిఏసిఎస్ ఆవరణలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల్లో ఉన్న వివిధ రకాల సేవలను రైతులకు ఉపయోగపడే విధంగా కృషిచేసి రైతుల ఆర్థిక పురోభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానన్నారు. చనుబండ సహకార సంఘం సేవలను జిల్లాస్థాయిలో గుర్తించబడే విధంగా పని చేస్తానని పరస్పర సహకారంతో ఆర్థికపురోభివృద్ధిని సాధిద్దాం అన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (చౌదరి), టిడిపి నాయకులు నక్కా రాము, పరసా శ్రీనివాసరావు, గౌర వెంకటేశ్వరరావు, తేనేటి వేణు, సహకార సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యహక్కులను కాలరాస్తున్న బీజేపీ

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న దని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో విమర్శించారు. గతంలో నిర్వహిం చిన ఉద్యమాలు, వాటి ఫలితాలు, నాయకుల వివరాలను సేకరించి తెలపాలని రాష్ట్ర డిజిపిలకు అమిత్ షా లేఖ పంపడం ఉద్యమాల అణిచివేతకు సరికొత్త ఎత్తుగడ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నిరసనలు, ఆందోళనలకు దిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావించిన వారందరినీ కుట్రదారుల పేరున ముందుగానే అణచివేయడానికి కేంద్రంలోని బిజెపి కుయుక్తులు పన్నుతున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాల అణిచివేతకు సమగ్ర కార్యాచరణ రూపొందించడంలో భాగమే అమిత్‌షా నిర్ణయంగా స్పష్టం అవుతుందని తెలిపారు. ఉద్యమాలను అణచివేయాలని మోదీ ప్రభుత్వ విధానంగా ఉందన్నారు. ఉద్యమాలు సమాజంలో రాజకీయ,ఆర్థిక,సామాజిక మార్పులకు పునాది వేస్తాయని తెలుసుకోలేని మోడీ పాలనకు అనర్హుడన్నారు. ఉద్యమకారులను, హక్కుల కార్యకర్త లను, ప్రతిపక్ష పార్టీల నాయకులను వేధించడానికి పన్నే కుట్రలు, ఎత్తుగడలు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలిసి వచ్చే అన్ని పక్షాలతో ఐక్యంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

రీసర్వేతో భూముల వివాదాలు పరిష్కారం

విశాలాంధ్ర-లింగపాలెం: రీసర్వే వల్ల భూముల వివాదాలు పరిష్కారం అవుతాయని ప్రతి రైతు రీ సర్వేకు సహకరించాలని తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో రీ సర్వేను ప్రారంభించారు. దీనికి సంబంధించి గ్రామ సభను నిర్వహించి వివరాలు వెల్లడించారు.గ్రామంలో 3,185 ఎకరాల భూములు ఉన్నాయని తెలిపారు.రీసర్వే జరపటం వల్ల సమస్యలు పరిష్కారం అవ్వటంతో పాటు భవిష్యత్తులో సమస్యలు తలెత్తవని తహసీల్దార్ అన్నారు. ప్రతి ఒక్కరూ రీసర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు, గ్రామ రెవెన్యూ అధికారి అప్పారావు, సీనియర్ టిడిపి నాయకులు గారపాటి నాగ బుద్ధవరప్రసాద్ (బుజ్జియ) తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమక్షంలో జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-లింగపాలెం: వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సొంగ సందీప్ పుట్టినరోజు వేడుకలను ధర్మాజీగూడెంలోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాల లోని దివ్యాంగులతో జరుపు కున్నారు. వారితో కేక్ కట్ చేయించారు. దివ్యాంగుల పిల్లలకు విద్యా సంబంధమైన వస్తువులను బహుకరించారు.ఈ సందర్భంగా స్వీట్లు పంచారు.ఈపాఠశాలలో ఈయన ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన జన్మదిన వేడుకలను దివ్యాంగుల సమక్షంలో జరుపుకోవడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు.

నేడు కొత్త పట్టాదారు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - గణపవరం: రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు గణపవరం తహసీల్దార్ వైకెవి అప్పారావు చెప్పారు. శుక్రవారం 2వ తేదీన నుంచి ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు చేతుల మీదుగా తప్పులు లేని క్రొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయ నున్నట్టు చెప్పారు. మండలంలో చిలకంపాడు, చిన రామచంద్రపురం, గణపవరం, జగన్నాధపురం, జల్లి కాకినాడ, కొత్తపల్లి, సరిపల్లి , వాకపల్లి , వరదరాజ పురం, వీరేశ్వర పురం, వెలగపల్లి, వెంకటరాజపురం మొత్తం 12 గ్రామాలలో 2వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు పాస్ బుక్స్ ను పంపిణీ చేయనున్నామని అన్నారు.పాస్ బుక్ పంపిణీ సమయంలో భూయజమాని లేదా అతని కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు తప్పనిసరిగా హాజరుకావాలని, ఈ- కేవైసి తీసుకొని పాస్ బుక్ పంపిణీ చేస్తామని అన్నారు.

నలుగురి అరెస్టు

విశాలాంధ్ర-టి నరసాపురం: కోడి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వల్లంపట్ల పంచాయతీలోని శింగరాయపాలెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో గురువారం తన సిబ్బందితో దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.1080 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి



నుండి ప్రారంభమైన వేడుకల్లో క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పల్లెల్లో ఇండ్లవద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రంగవల్లులు వేసి అలంకరించారు. ప్రధానంగా మండలంలోని అప్పలరాజుగూడెం, మక్కినవారి గూడెం, మర్రిగూడెం, పుట్రేపు, ప్రకాష్ నగర్, గండి గూడెం, సీతంపేట, టి నరసాపురం, బొర్రంపాలెం, కేతవరం, తెడ్లం తదితర గ్రామాల్లోని ప్రార్థనాలయాల్లో తోటి వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజలందరి క్షేమం కోసం పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు ప్రార్థనలు చేశారు. పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులకు పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో జి. జ్ఞాన్ రాజు, కె. నిరీక్షణరావు, సిహెచ్ హెహాషేయ, వైపాల్ చిన్నారావు, రమేష్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్ను వసూలు సాధించిన ఉండేశ్వరపురం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని ఉండేశ్వరపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రజాక్ ఆధ్వర్యంలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులను వసూలు సాధించించారు. ఈ ఘనత సాధించిన పంచాయతీ కార్యదర్శి రజాక్‌కు గురువారం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎంపిడిఓ ఎం. భారతి, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, సచివాలయం డిప్యూటీ ఎంపీడీవో వెంకట రెడ్డి, ఏఓ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో కార్యదర్శి రజాక్ కు శాలువ కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి రజాక్ మాట్లాడుతూ ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవోల సహాయ సహకారాలతో ఈ ఘనత సాధ్యం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సత్యవతి, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

జవహర్‌కు పోలీసుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కొవ్వూరు : నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ను కొవ్వూరు పట్టణంలోని ఆయన కార్యాలయంలో డి.ఎస్.పి దేవకుమార్, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం, ఎస్సైలు పాల్గొన్నారు.

కడియం పోలీస్ స్టేషన్‌కు 'బెస్ట్ పోలీస్ స్టేషన్' అవార్డు

విశాలాంధ్ర - కడియం : కడియం పోలీస్ స్టేషన్‌కు "బెస్ట్ పోలీస్ స్టేషన్" అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీదుగా కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు స్వీకరించారు. చట్టవ్యవస్థ పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, పోలీస్ స్టేషన్ పనితీరులో మెరుగుదల వంటి అంశాల్లో కడియం పోలీస్ స్టేషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కడియం పోలీస్ సిబ్బందిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ గుర్తింపు సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తమ స్టేషన్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

మేరీమాత పుణ్యక్షేత్రంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నిత్యాన్న దానం కేంద్రం వద్ద వేడుకల్లో నిత్యానదానం కాంట్రాక్టర్ కళ్లే నాగేశ్వరరావు, దిరిసిన ఫాతిమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లే నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్మలగిరి మేరీమాత భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు ఆశీస్సులతో నిర్మలగిరి మేరీ మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్ పీటర్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేరీ మాత భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కళ్లే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. దిరిసిన ఫాతిమారాణి మాట్లాడుతూ నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రంలో నిత్యాన్నదానం జరగటం వలన భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

కంబాల నూతన సంవత్సర శుభాకాంక్షలు



విశాలాంధ్ర - గోకవరం : కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులను విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం కలిసి, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు అండ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అనిమిరెడ్డి మాలకొండయ్య, కాకినాడ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీవత్సవాయ వరాల బాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రముఖులతో పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కర్రి మణికంఠ, అంబటి శ్రీను, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ముప్పిడిని కలిసిన మరపట్ల

విశాలాంధ్ర- కొవ్వూరు : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా ఎంపికైన మరపట్ల కళాధర్ చక్రవర్తి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవి రావడానికి ఎమ్మెల్యేతో పాటు నియోజక వర్గ సీనియర్ తెదేపా నాయకులు పెండ్యాల అచ్చిబాబు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంఠమమని రామకృష్ణారావు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని తదితర నాయకులకు తన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ పదవితో జిల్లాలో టిడిపిని అభివృద్ధి చేయడానికి తన శక్తివంచన లేకుండా పాటుపడతానని కళాధర్ చక్రవర్తి స్పష్టం చేశారు.

నామనకు ప్రగతి ప్రదాత బిరుదుతో సత్కారం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండల టీడీపీ సీనియర్ నాయకులు, ప్రస్తుత పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావును తాళ్లపూడి ప్రగతి ప్రదాత అనే బిరుదుతో సత్కరించారు. శ్రీరామ్ లైఫ్ ప్రతినిధి పోసిబాబు.జి కుటుంబ సభ్యుల సమక్షం లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి, ద్విసభ్య కమిటీ నాయకులు కంటమని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, వైశ్య ప్రముఖులు సింహాద్రి జనార్దన్ రావు సమక్షంలో పరమేశ్వరరావు, సుగుణ దంపతులను ఘనంగా సత్కరించి ప్రగతి ప్రదాత అనే బిరుదుతో సత్కరించారు. గ్రామంలోని వివిధ రంగాల్లో ఉన్న ప్రముఖులను అభినందించి సత్కరించారు. పరమేశ్వరరావు యూత్, శ్రీరామ్ లైఫ్ బృందం పాల్గొన్నారు.

నిడదవోలుకు పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలుకు పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గురువారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయం సమీపంలోని గ్రీన్ పార్క్ సిటీలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ప్రభుత్వ అధికారులు, ప్రజలు, కూటమి నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి దుర్గేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. .ప్రత్యేకించి జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి దుర్గేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నిడదవోలు అభివృద్ధిలో మంత్రి చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 400 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పనులను ప్రస్తావిస్తూ, రానున్న రోజుల్లో నిడదవోలును అన్ని రంగాల్లో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పర్యాటక రంగంలో నిడదవోలుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2026 అందరికీ సత్ఫలితాలు ఇచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలన్నారు. కేంద్ర సహకారం, సీఎం, డిప్యూటీ సీఎంల నాయకత్వంలో 2026లో కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుందని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. 2014-19 కాలంలో పూర్తిగా కూదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందన్నారు. ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరున మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

మొక్కల కూర్పుతో కొత్త సంవత్సరాన్ని స్వాగతించిన పల్లవెంకన్న నర్సరీ

విశాలాంధ్ర - కడియం : కడియం పల్లవెంకన్న నర్సరీలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అద్భుతమైన కూర్పును ఏర్పాటు చేశారు. వివిధ రంగులు, జాతుల మొక్కల సమ్మేళనంతో రూపొందించిన ఈ ఆకృతి చూపరులను విశేషంగా ఆకర్షిస్తోంది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరాన్ని సృజనాత్మకంగా ఆహ్వానించేలా మొక్కలతో "హ్యాపీ న్యూ ఇయర్ 2026" అనే అక్షరాలను ఆకర్షణీయంగా రూపొందించారు. నూతన సంవత్సరం, సంక్రాంతి, రిపబ్లిక్ డే, ఉగాది, స్వాతంత్ర్య దినోత్సవం, దసరా వంటి ప్రత్యేక సందరాలేలో విశిష్ట వన కూర్పులు రూపొందించడంలో పల్లవెంకన్న నర్సరీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. పల్లవెంకన్న నర్సరీ రైతు పల్ల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) కుమారులు, యువ రైతులు పల్ల వెంకటేష్, వినయ్ ఈ ఆకృతులను రూపకల్పన చేశారు. దాదాపు నాలుగు రోజులపాటు సుమారు 50 మంది కార్మికులు శ్రమించి వేల మొక్కలతో ఈ వన కూర్పును సిద్ధం చేసినట్లు నర్సరీ రైతులు తెలిపారు. సందర్శకుల సౌకర్యార్థం ఈ మొక్కల కూర్పును జనవరి 18 వరకూ నర్సరీలో ఉంచనున్నట్లు వారు వెల్లడించారు. వివిధ రాష్ట్రాలు, జాతులు, మతాలకు చెందిన ప్రజలందరూ 2026వ సంవత్సరంలో ఐక్యతతో సుఖసంతోషాలతో జీవించాలని నర్సరీ రైతులు ఆకాంక్షించారు.

అనపర్తి ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సర సందడి

విశాలాంధ్ర - అనపర్తి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలో ఎమ్మెల్యే నివాసం వద్ద గురువారం ఉదయం నుంచే నియోజకవర్గ నలుమూలలతో పాటు జిల్లా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,ప్రజలు తరలివచ్చారు. ఉదయం 6 గంటల నుంచే అభిమానులు, కార్యకర్తలు బారులు తీరగా, ఎమ్మెల్యే నివాసం జనసందోహంతో కిటకిటలాడింది. గ్రామాలు గ్రామాలుగా వచ్చిన ప్రజలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి, ఆయన తనయుడు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకంగా అలంకరించిన స్టేజీపై ఎమ్మెల్యే, ఆయన తనయుడిని కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు ప్రజలు క్యూలైన్లలో ఎగబడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. రామగురెడ్డి, వైద్యులు, సిబ్బంది కలిసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహసిల్దార్లు, పోలీసులు సహా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

ప్రజలు సుఖసంతోషాలతో మెలగాలి

- వినూత్నరీతిలో వెల్లువెత్తిన ప్రజాభిమానం
- "కితాబ్"తో ఎమ్మెల్యే బత్తులకు తులాభారం

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : నూతన ఏడాదిలో తమ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో మెలగాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకొని రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే బత్తుల నివాసంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.దీనిలో భాగంగా రాజానగరం మండలంలోని శ్రీకృష్ణపట్నం గ్రామానికి చెందిన సర్పంచ్ కిమిడి శ్రీరాం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ బరువుకు సమాన మైన కితాబ్(పుస్తకాలు)తో తులాభారం నిర్వహించారు .ఆ పుస్తకాలను పేద విద్యార్థులకు అందించనున్నారు. మరికొంత మంది నాయకులు గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూలలు నుండి,ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎమ్మెల్యే గృహం మరోసారి కోలాహలంగా మారింది. తొలుత తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి,జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్‌లను వారి వారి ప్రభుత్వ కార్యాలయాలు వద్దకు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్ళి అధికారులకు శుభాకాంక్షలు చెప్పారు. శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంబాల శ్రీనివాసరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గోకవరం : నూతన సంవత్సరం సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన, అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావుకు గురువారం నూతన సంవత్సర సంక్రాతి శుభాకాంక్షలు, అభినందనలు వెల్లువెత్తాయి. బీజేపీ రాష్ట్ర కార్యదరి స్వప్న కుమారి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర, తెలంగాణ మహిళా చైర్మన్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల సొసైటీ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్, డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ, బీజేపీ జిల్లా ఎస్సి మోర్చా ప్రెసిడెంట్ తగరం సురేష్, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట్ తో పాటు పలువురు ప్రముఖులు, రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం, రాజ మహేంద్రవరం, కాకినాడ, నియోజకవర్గాల నుంచి బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యూటీఎఫ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, నాయిని బ్రాహ్మణ, గౌరీ సంఘం నాయకులు, దళిత సంఘం నాయకులు, ఎలక్ట్రికల్, ఆటో, లారీ యూనియన్ సభ్యులు, పలు మహిళా సంఘం నాయకులు, ఆలయాల కమిటీ సభ్యులు, పలు ఉద్యోగాల సంఘం నాయకులు, పంచాయతీ సిబ్బంది, అన్ని వర్గాల నుంచి ప్రజలు గోకవరం తంటి రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి కంబాల శ్రీనివాసరావుకి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

దేవరపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా తెలుగు దేశం, వైసీపీ నాయకుల ఇండ్ల వద్ద పండగ వాతావరణం నెలకొంది. తమ పార్టీ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటానికి కార్యకర్తలు ఉత్సాహంగా బొకేలతో పూల దండలతో వచ్చి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు స్వగృహం వద్ద వైసీపీ నాయకులు కార్యకర్తలు అధికారులు అభిమానులు తరలివచ్చి కెవికె దుర్గారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు . తెలుగుదేశం పార్టీ దేవరపల్లి మండల మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వివిధ కులాల సంఘాల నాయకులు సుంకర దుర్గారావు, యామిని దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గన్నమని హరికృష్ణ, సొసైటీ చైర్ పర్సన్ ఉప్పులూరి రామారావు స్వగృహాల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు హరికృష్ణకు ఉప్పులూరి రామారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ బొకేలు అందజేశారు. దేవరపల్లి మండలం పల్లంట్లలో దేవర పల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు కొయ్యలమూడి చిన్నబాబు తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయ్యల మూడి సుధారాణి స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి బొకేలు పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరపల్లి మండలంలో ఎర్నగూడెంలో సొసైటీ వద్ద సొసైటీ చైర్ పర్సన్ పెనుమత్స సుబ్బరాజు సీఈవో మండ పెద్దబాబులకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్నగూడెం ఫంక్షన్ హాలులో గోపాలపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి మాజీ హోం మంత్రి తానేటి వనితకు గోపాలపురం నియోజకవర్గంలో గల నాలుగు మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి తానేటి వనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు. అంతకుముందు ఉదయం ప్రముఖ వాణిజ్య వేత్త తెలుగుదేశం నాయకుడు యాగంటి సాయిబాబు స్వగృహం వద్ద నూతన సంవత్సర శోభ చేకూరింది. యాగంటి సాయిబాబా అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు యాగంటి సాయిబాబాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ దేవరపల్లి మండల అధ్యక్షుడు తంగేళ్ల మునేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కరుటూరి శ్రీనివాస్, ఓరుగంటి లక్ష్మీపతి రాజు, యాగంటి సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి శివ నందిగం, శ్రీధర్, అనపర్తి వాసు, కుక్కల నాగేంద్ర, ముళ్ళపూడి దొరాజి చౌదరి, కంటిపూడి సుబ్బారావు, వైసీపీ నాయకులు కవల శ్రీనివాస్, పైడికొండల సత్యనారాయణ, పచ్చ రామ్ గోపాల్, దుగ్గిన గంగాధరరావు, సిద్ద సూర్యారావు, జనసేన నాయకులు కంబాల సత్తిబాబు, సూరిశెట్టి బాలు, జాజుబుగ్గల శ్రీనివాస్, దేవరపల్లి మండలంలోని తెలుగుదేశం, జనసేన, వైసీపీ నేతలు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమహేంద్రవరం వారి కోర్టులో

A.S. No. 61/2025

Between:

Kattinokkula Surya Prakasa Rao, S/o. late Nageswara Rao, D.No. 2-37-13, Alcot Gardens, Rajamahendravaram, RJCJC. ...*Appellant*

AND

M/s. Bharath Petrolium Corporation Ltd, and Others ...*Respondents*

R-4: Kontham Venkateswara Rao, S/o. Chittabbei alias Manikyala Rao, D.No. 15-5-5, Bapuji Nagar, Kovvur, Kovvur JCJC.

R-5: Kattinokkula Srinivasa Rao, S/o. late Nageswara Rao, D.No. 2-31-31, Alcot Gardens, Rajamahendravaram, RJCJC.

R-8: Kuchipudi Parvathi, W/o. K.V.Rama Krishna, D.No. 4-43-11, Udaya Bhaskara Nilayam, P&T Colony, Tadepalligudem, Tadepalligudem JCJC.

పై నెంబరు అప్పీలు R4, R5 & R8 లకు నోటీసు నిమిత్తం దివి. 22-1-2026 నకు పై కోర్టులో వాయిదా అయియున్నది. సదరు విషయమై R4, R5 & R8 లకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల వారు స్వయంగా గాని, అడ్వకేట్లు గార్ల ద్వారా గాని పై కోర్టులో శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై పై కోర్టు వారికి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే Exparty Orders pass కాబడును.

సిహెచ్.ప్రభాకరరావు
Advocate for Appellant
రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం
01-01-26

నిబద్ధతగల పత్రిక విశాలాంధ్ర

కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : సామాజిక బాధ్యతతో వార్తలు అందిస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తూ నిబద్ధత గల పత్రికగా విశాలాంధ్ర నిలుస్తుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్,కోర్టు క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రతిఒక్కరు సంతోషంతో జీవించాలని,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ అక్షరాక్షరం అభ్యుదయం అనే శీర్షికతో పత్రిక నడపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా బ్యూరో లకంసాని బలరామ్, వివిధ మండల రిపోర్టర్లు యర్రగుంట శివ ప్రసాద్, సుంకర సతీష్, పళ్ళ వెంకట గిరి, రామారావు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం: నూతన ఉత్సాహంతో 2025 సవంత్సరం నుంచి 2026లోకి అడుగు పెట్టిన తొలి రోజు ఉత్సాహంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం. భారతి ఆధ్వర్యంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి సుజీరాజు సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో ఒకరికొకరు స్వీట్లు, మొక్కలు, పండ్లను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్ఐ డి. రామ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో కేక్ కటింగ్ చేసుకొని ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీల కార్యదర్శిలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి : ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర - కొవ్వూరు : 2026 నూతన సంవత్సరంలో కొవ్వూరు నియోజకవర్గ ప్రజలందరికీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలని ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు ఆకాక్షించారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులుకార్మిక ఉపాధ్యాయ సంఘాలు పలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్కరిని ఆప్యాయతగా పలకరించి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు కంత మణి రామకృష్ణ, జొన్నల గడ్డ సుబ్బారాయ చౌదరి మదిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అభిమానులు తెచ్చిన కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం జన రంజిక పాలనలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవ్వాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర నియోజకవర్గ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొని శాసనసభ్యులకు దిసభ్య కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు నూతన సంవత్సర వేడుకకు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను పట్టణ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావును కలిసి పలువురు టిడిపి కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయం ఏర్పాటుచేసిన వేదిక వద్ద కార్యకర్తలతో కలిసి పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు మంత్రి కందుల దుర్గేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జనసేన ఆధ్వర్యంలో వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు సువర్ణ రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు, జనసేన నాయకులు సప్పటి శివ నాగ ప్రసాద్, సూరిశెట్టి బాలు, సిద్ధాతాభాయ్, టీవీఎస్ ఎన్ రెడ్డి, గంట సురేష్, జాజిముగ్గల శ్రీనివాస్, ఎం.సతీష్ ఆదిత్య కృష్ణ, గణపతి కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దాసరి నాగార్జునకు కలెక్టర్ షణ్మోహన్ సత్కారం

విశాలాంధ్ర - కాకినాడ : డిసెంబర్ 31న సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన దాసరి నాగార్జునను ప్రత్యేకంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, సమాచార శాఖ విశ్రాంత డీడీ దాసరి నాగార్జునను ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన నాగార్జున ఉత్తమ సేవలు అందించారన్నారు. కాకినాడ జిల్లాలో రెండున్నర సంవత్సరాల పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని, మీడియా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతర జీవితం కూడా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సమాచారం పౌర సంబంధాల శాఖ అధికారి రామచంద్రరావు, డివిజనల్ పీఆర్‌ఓ పి రవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు, పిఆర్‌ఓ ఎస్ అజయ్, ఫోటోగ్రాఫర్ సీహెచ్ నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ సుబ్బరాజుకి చేతిసంచి అందజేసిన ధూళిపూడి

విశాలాంధ్ర - కాకినాడ : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణ బాధగా స్వీకరించిం చాలని తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి) అన్నారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ఆదేసానుసారం నూతన సంవత్సర వేడుకలు పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి మల్లవరం పంచాయతీ నుండి విళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జామ మొక్కలు, పుస్తకాలు, పెన్నులతో కూడిన క్లాత్ చేతి సంచిని అందజేశారు. ఇక నుండి ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ సంచులు వాడకం మానాలని శాసనసభ్యులు సుబ్బరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి చిట్టిబాబు, దడాల సత్తికొండ, ఉంద్రు శ్రీనివాస్, పితాని వీరబాబు, మన చంటి, నేతల నాగార్జున, యస్. కిట్ట, క్రాంతి, బుజ్జి, కన్న, సూర్య, బాల వినయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేషన్ ఉద్యోగులు

సంక్షేమ వసతి గృహాల కోసం రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తికి స్పందిస్తూ కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులంతా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతుల కల్పనకు అవసరమైన రూ.50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వి సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాస్, ఎస్‌ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, స్మార్ట్ సిటీ ఏఈ సత్య తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ పిలుపుమేరకు సంక్షేమ వసతి గృహాలకు కనీస సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగస్వాములవ్వడం గర్వకారణమని పేర్కొంటూ, కార్పొరేషన్ ఉద్యోగులంతా కలిసి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ ఔదార్యానికి జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ఉద్యోగులను అభినందించారు.

విలీనంపై అవగాహన

విశాలాంధ్ర - సామర్లకోట : మండలంలో నూతనంగా పెద్దాపురం డివిజన్లో అధి కారకంగా ప్రకటించడంతో గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో కొవ్వూరు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పాల్గొని మాట్లాడారు. ఇకపై సామర్లకోట రెవెన్యూ పరిధిలో ఏ అంశమైన పెద్దాపురం డివిజన్లో వస్తుందని పాలనాపరమైన, ప్రజా ఉపయోగకరమైన పనులకు సంబంధించి పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్‌లో జరుగుతా యని ఆమె తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు రమణ మూర్తి మాట్లాడుతూ కోర్టు విషయమై కాకినాడకు వెళ్లాల్సి వస్తుందని అది కూడా పెద్దాపురం డివిజన్ పరిధిలోకి మారిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పెద్దాపురం డివిజన్లో సామర్లకోట మండలాన్ని నూతనంగా కలిపినంతకు న్యూ ఇయర్ పురస్కరించుకుని కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట తెలుగుదేశం పట్టణ నాయకులు వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌విఎస్ రామచంద్రరావుకు పూర్తి అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర - కాకినాడ : సమాచార పౌర సంబంధ శాఖ, కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరక్టరు , డిఐపిఆర్‌ఓగా ఆర్‌విఎస్ రామచంద్రరావు గురువారం ఉదయం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో సమాచార శాఖలో వివిధ హోదాలలో ఆయన సేవలు అందించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరక్టరుగా పనిచేస్తున్న రామచంద్ర రావు గత నెల 31వ తేదీన పదవీవిరమణ చేసిన డి నాగార్జున స్థానంలో పూర్తి అదనపు భాద్యతలపై కాకినాడ డిప్యూటీ డైరక్టర్‌గా నియమితులైయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు పదవీవిరమణ చేసిన డిడి డి నాగార్జున, కార్యాలయ సిబ్బంది అభినందలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, మీడియా సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సత్వరం, సమగ్రంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్‌ఓలను మర్యాద పూర్వకగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సర వేడుకల్లో ప్రభుత్వ విప్ సుబ్బరాజు

విశాలాంధ్ర - ఐ పోలవరం : ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, గురువారం తెలుగు దేశం పార్టీ కార్యాలయం మురమ ళ్ళలో, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కొత్త సంవత్సరం (2026) మొదటిరోజు కావడంతో నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల సుబ్బ రాజుకు శుభాకాంక్షలు తెలిపెందుకు, నియోజకవర్గంలో నాలుగు మండలాలు నుండి మురమళ్ళ పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున కూటమి నేతలు తరలివచ్చారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు, కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను కలవడానికి ఎంతో ప్రయాసపడి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, కొత్త సంవత్సరంలో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

సోర్ ప్రామాణిక పత్రాన్ని అందుకున్న ఎంపీ హరీష్

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్రపతి భవన్‌లో గురువారం నిర్వహించిన నైపుణ్యాభివృది, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అందుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, రాబోయే దశాబ్దంలో కృత్రిమ మేధస్సు దేశ జీడీపీ, ఉపాధి అవకాశాలు, మొత్తం ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. విద్యార్థులు సాంకేతి కత, జ్ఞానం, నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగించి, సవాళ్లకు పరిష్కారాలు కనుగొని, ఇతరులను సాధికారత కలిగించేలా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం తొలి రోజున రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా ఈ పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించాలి

కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పవహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఆనందోత్సాహాలతో, పరస్పర శుభాకాంక్షలతో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విపర్తి వేణుగోపాల రావు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో జె వెంక టరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె శ్రీరమణి, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సమాచార శాఖ నూతన డిడి ఆర్‌విఎస్ రామచంద్రరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్‌రావు, కలెక్టో ంట్ సిబ్బంది, జిల్లాకు చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, పలువురు రెవిన్యూ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, ప్రజలు, ఉపాధి శ్రామికులు, పెద్దఎత్తున జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, టవల్స్, ఇతర వస్తువులు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం పురోహితులు, వేద పండితులు జిల్లా కలెక్టర్‌కు వేద ఆశీర్వచనాలు పలికారు. అనంతరం రాయుడు పాలెం ఉమా మనోవికాస కేంద్రం చిన్నారులు, సామర్లకోట గజపతి నగర్‌లోని సిరి మానసిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, చిన్నారులతో తన సంతోషాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆనంద సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించే ఉద్దేశంతో తాను చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లాలోని దాతలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, అధికారులు, ఉద్యోగ సంఘాలు ప్రజలు ఔదార్యంతో ముందుకు వచ్చి చెక్, డిడి, క్యూఆర్ కోడ్, వస్తు రూపంలో సుమారుగా రూ.30 లక్షలు విరాళాలు అందించారన్నారు. సదాశయంతో చేపట్టిన ఈ సంకల్పానికి తమ వంతు సహాయం అందించిన వారందరికీ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ నగరాభివృద్ధి-సుందరీకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

విశాలాంధ్ర - కాకినాడ : రానున్న రోజుల్లో కాకినాడ నగరాన్ని అభివృద్ధితో పాటు సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇన్చార్జీ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కాకినాడ రామారావుపేటలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణను అదనపు కమిషనర్ కెటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్‌ఓ శైలజతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి అధికారి, సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు. నగర అభివృద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, నగరంలోని పలు డివిజన్లకు చెందిన సచివాలయ ఉద్యోగులు, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు ఇన్చార్జీ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్ డిపోలలో కార్డుదారులకు

గోధుమ పిండి పంపిణీని ప్రారంభించిన తోట సుధీర్

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ ప్రతినెల బియ్యం, నిర్దేశించిన జిల్లాలలో రాగులు, జొన్నలు ఉచితముగా, చెక్కర సబ్సిడీ ధరలపై రేషన్ షాపుల ద్వారాపంపిణీ చేయబడుచున్నది. వీటికి అదనముగా మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా, ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జనవరి ఒకటి నుండి అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలతో పాటు మన కాకినాడ పట్టణంలో ఉన్నరేషన్ కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని ఒకకార్డుకు కిలో చొప్పున, (రూ.20)లకు పంపిణీ చేస్తుంది. గురువారం మన రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ కాకినాడ చౌక దుకాణాల నుండి కార్డుదారులకు “చెక్కి గోధుమ పిండిని” లాంఛనంగా ప్రారంభిం చారు. చైర్మన్ గౌరవ తోట సుదీర్ మాట్లా డుతూ బహిరంగ మార్కెట్లో చెక్కి గోధుమ పిండి ధర కిలోకు రూ.45 నుండి రూ.80 వరకు ఉండగా, రేషన్ దుకాణాల ద్వారా కేవలం రూ.20 మాత్రమే అందిస్తుందని, అంటే బహిరంగ మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువ రేటుకే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని, కార్డుదారులందరూ సద్వినియోగపరచు కోవలేనని తెలిపారు. ఈ చెక్కి గోధుమ పిండిలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఆహార తంతు, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉండి శరీరానికి దీర్ఘకాల శక్తిని అందిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది, గుండె ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ, ఎముకల బలాన్ని కాపాడటానికి ఉపకరి స్తుంది. పూర్తి గోధుమ పిండితో తయారైన ఆహారం ఆరోగ్యకరమైనది , అన్ని వయసుల వారికి అనుకూలమైనపోషకాహారంగా ఉపయోగ పడుతుంది. ఈ ప్రారంభ సమావేశంలో, కాకినాడ జిల్లా పౌర సఫార అధికారి, ఆర్‌ఎస్‌ఎస్ సత్యనారాయణ రాజు, పౌర సరఫరా ఉప తహసిల్దార్, శ్రినివాస్, జనసేన పార్టి నాయకులు స్వామి, సత్య, రెడ్నం రాజ ఇతరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి కేక్ కట్ చేసి శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరేగా తోట సీతా రామలక్ష్మి మాట్లాడుతూ 2025లో కూటమి ప్రభుత్వ మరిచిపోలేని విజయాలను అందించిందని ఎన్నో మైలురాయిలను చేరుకొని అనేక సంక్షేమ అభివ ృద్ధి పథకాలకు నాంది పలికిందని గుర్తుచేశారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పనిచేసిన టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకు రాష్ట్ర పార్టీ పంపించిన జ్ఞాపికలను అందజేశారు. ముందుగా భీమవరం టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్ టిడిపి నాయకులు కేకును కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష? బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ పామర్తి వెంకటరామయ్య ఎండి షబీనా చెరుకుపల్లి సంతోష్ కుమార్ నాగిడి తాతాజీ, భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి, కోళ్ల సీతారాం, వీరవాసరం మండలం భీమవరం పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శులు వీరవల్లి శ్రీనివాస్, చెల్లబోయిన గోవింద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకురి రామలింగరాజు క్లస్టర్ ఇంచార్జ్ పొత్తూరి బాపిరాజు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గోలగాని రమేష్, టిడిపి నాయకులు కౌరు పృథ్వీ శంకర్, యరకరాజు గోపాలక ృష్ణరాజు, బొద్దు మోహన్, రేపు వెంకన్న, యలమంచిలి శ్రీనివాస్, నీలాతి రమేష్, కొంద్రు శ్రీనివాస్, గంధం రాధ, గుల్లంకి శ్రీలక్ష్మి, రజియా బేగం కుటమి నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విగ్రహాల వివాదంతో

వైసీపీ జిల్లా అధ్యక్షులు చిర్ల అరెస్టు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెంలో విగ్రహాల వివాదం అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య రచ్చకెక్కింది. బుధవారం రాత్రి విగ్రహాల ఏర్పాటుపై అధికార పార్టీకి చెందిన వారు శ్రీకృష్ణదేవరాయ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా వైయస్సార్సీపి కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గరెడ్డి ఆయన అనుచరులు అదే ప్రాంతంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని, అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టేందుకు ప్రయత్నించడంతో అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య వివాదం చెలరేగి ఇరువర్గాల ఘర్షణకు దిగడంతో విషయం తెలుసుకున్న రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు తన సిబ్బందితో అక్కడకు చేరుకుని జగ్గిరెడ్డిని ఆయన వెంట వచ్చిన వారిని రావులపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున రావులపాలెం పోలీస్ స్టేషన్‌కి చేరుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని, సమస్య పరిష్కారం అయ్యే వరకు అక్కడ ఎటువంటి విగ్రహాలు పెట్టవద్దని ఉదయం మండల పరిషత్ కార్యాల యంలో జరిగిన సమావేశంలో అధికారులు అంతా నిర్ణయించినప్పటికీ అధికార పార్టీ నేతలు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుంటే అడ్డుకోకుండా చూస్తూ ఊరుకున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కేవలం తమను మాత్రమే పోలీస్టేషన్‌కు తీసుకురావడం వైసిపి నేతలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ వద్ద ప్రస్తుతపరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

పీసీసీ ఆధ్వర్యంలో సైన్స్ రంగోలి పోటీలు

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్ రంగవల్లుల పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో 300 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గో న్నారు. వివిధ పాఠశాలల నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన రంగవల్లులను వేసారు. సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను వివరిస్తూ వీటిని విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల ముగ్గులను వేసారు. కార్యక్రమంలో పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, అనూషా, అంజలి, జస్విత, సాయి, బంగారం, నేహా, రేణుకా, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : నూతన సంవత్సర వేడుకలు కాట్రేనికోన మండలంలో ఘనం గా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు ఒకరి నొకరు పుష్పగుచ్ఛాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనంద ఉత్సాహాలతో కేకులు కటింగ్ చేసి మిఠాయిలు పంచారు. రాష్ట్ర ఫిషరీష్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరావు ఇంటి వద్ద పుట్టినరోజు వేడుకలు జరిగాయి. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఓగూరి భాగ్యలక్ష్మి, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఇళ్ల వద్ద, కంది కుప్పలో మండల నీటి సంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్, చెయ్యేరులో టిడిపి సీనియర్ నాయకులు నడింపల్లి సుబ్బరాజు, మండల టిడిపి అధ్యక్షులు చెల్లి సురేష్, ఆక్వా సంఘం నాయకులు చవటపల్లి నాగభూషణం, చవటపల్లి నాగేంద్ర, పల్లంకుర్రులో టిడిపి సీనియర్ నాయకులు ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కాట్రేనికోన తాహిసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వి రవి కిరణ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై అవినాష్ లను కలిసి ఉద్యోగులు, పోలీసులు, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఆక్వా అథారిటీ డైరెక్టర్ విత్తనాల నాగ శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు, జంగా శ్రీను, జొన్నాడ రాజారావు, మోకా అప్పాజీ, గుత్తుల సూరిబాబు, మోటమర్రి సత్తిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - సామర్లకోట : నూతన సంవత్సరం పురస్కరించుకుని పెద్దాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నివాసగృహమైన అచ్చంపేటలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు భారీగా చేరుకుని ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగ నాగ్ వచ్చిన వాళ్లందర్నీ ఆప్యాయంగా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి వచ్చిన అందరికీ భోజన మరియు అల్పాహార ఏర్పాటను భారీగా చేశారు.

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పాస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుం దని తహశీల్దార్ టి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. రైతులవద్ద నుండి పాత, పాసుపుస్తకాలు తీసుకొని స్థానే కొత్త పుస్తకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం రెండో తారీఖున కరప మండలం నడకుదురు గ్రామంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు చేతులు మీద ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

న్యాయవాదులకు సత్కారం

విశాలాంధ్ర - రాజోలు : నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని యలంగి సుమిత్ రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యాయవాదులను ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది, సోషల్ వర్కర్ యాలంగి రమేష్ ఆధ్వర్యంలో గంటి రవి కుమార్, గర్నిపూడి సత్యనారాయణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు నీటిపూడి సత్యనారాయణ, యేపు గంటి ఏడుకొండలు, కె జయకృష్ణ, గొల్లమందల సుభాష్, కానూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

గిడుగు రుద్రరాజును మర్యాదగాపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

విశాలాంధ్ర - అమలాపురం : పిసిసి మాజీ అధ్యక్షులు సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజు ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ విభాగం కన్వీనర్ జంగా గౌతమ్‌లను అమలాపురం పాత్రికేయులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ యూడ బ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బాబి, పరస సుబ్బారావు, ఆచంట వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు కే సత్యనారాయణ, ఆకుల సురేష్, ఈనాడు నాని, ఎండి బషీర్, రంకిరెడ్డి కృష్ణ, ఆకుల సత్యనారాయణ, విజయ్ కుమార్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

జగదీష్ చంద్రబోస్ వీధి ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : డా జగదీశ్ చంద్రబోస్ వీధి అమలాపురం పురపాలక సంఘం 3వ వార్డు మోబర్లీపేటలో అటు గొలకోటి ధర్మారావు వీధి ఇటు బ్రహ్మానందం వీధులను కలుపుతూ ఉన్న అడ్డరోడ్డు పూర్వము జనసంచారానికి అనువుగా లేకుండుటచే పుంత రోడ్డు అని పిలిచేవారు. అప్పుడు వీధి ముఖముగా ఇళ్ళు లేవు. 1998 తరువాత కొంతమంది ఇక్కడ స్థలములు కొనుక్కొని భవనాలు కట్టకొన్నారు. అప్పటి నుండి వీధి ప్రజలు రోడ్డును కొంతబాగుచేశారు. మున్సిపాలిటీ వారు 20సం.ల క్రితం సిసి రోడ్డు వీధిదీపాలు ఏర్పాటు చేయుటచే జన సంచారమునకు అనువుగా ఉన్నది. 2025 డిసెంబరు నెలలో 3వ వార్డు కౌన్సిలర్ యేడిద శ్రీను చొరవతో డ్రైనేజి ఏర్పాటు చేసిరి ఇప్పుడు వీధి ప్రజలు రోడ్డుకు డా జగదీశ్ చంద్రబోస్ వీధి అని యేడిదశ్రీను సహకారముతో కౌన్సిల్ అప్రూవల్ అయినది. గురువారం 2026 నూతన సంవత్సరము అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు డా జగదీశ్ చంద్రబోస్ వీధి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్ర మానికి 3వ వార్డు కౌన్సిలర్ యేడిద శ్రీను, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ హాజరైరి. కెవి ప్రభాకర శర్మ, కె భాస్కరాచార్యులు, పోతుల నరసింహారావు, బెజవాడ రాంబాబు, పుప్పాల వెంకటేశ్వర రావు, రఘు, రేమెళ్ళ శ్రీను హాజరయ్యారు.

మద్యం రేట్లు తగ్గించేదే లేదు ...అయినా ఎక్సైజ్‌కు పట్టదు

- లబోదిబో అంటున్న మద్యం ప్రియులు

విశాలాంధ్ర - కాట్రేనికోన : మద్యం వ్యాపారులు ప్రభుత్వ మద్యం పాలసీని దిక్కరిస్తూ ఎంఆర్‌పి ధరలను మించి అమ్ముతూ తగ్గించేది లేదంటున్నారు. గత శనివారం నుండి నియోజక వర్గంలోని మద్యం షాపుల్లో మద్యం సీసా పై ఎమ్మార్పీ ధరపై పది రూపాయలు అదనంగా వేసి అమ్ముతున్నా ముమ్మిడివరం ఎక్సైజ్ శాఖకు మామూలుగా మత్తులో కనపడటం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అధిక రేట్లతో మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ ప్రకటించిన ధరల కన్నా అధిక రేట్లతో బహిరంగంగా అమ్ముతూ మద్యం ప్రియులను దోచేస్తున్నా ఎక్సైజ్ అధికారులకు పట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్నది సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజూ ఫిర్యాదులు వెళుతున్న కనీసం షాపుల వైపు ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో మద్యం ప్రియులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్పీ అమలు చూడాల్సిన వాణిజ్య పన్నుల శాఖ తమకు ఎందుకులే అన్నట్టు వ్యవహరిస్తోంది. ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల నుండి అధిక రేట్లు అమ్ముకోమని అనధికార అనుమతి రావడంతోనే ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఇందుకు అద్దం పడుతోంది. ఆదిలో పోటీలు పడి కోట్ల రూపాయలు టెండర్లు వేసేసి ఇప్పుడు నష్టాలు వస్తున్నాయంటూ తమపై భారం వేయడం తగదని మద్య ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం టెండర్ల ప్రకారం అధిక ధరలు అమ్మే మద్యం షాపు యజమానికి మొదటి తప్పుగా రెండు లక్షల రూపాయలు పెనాల్టీ, రెండో తప్పుకు షాపు లైసెన్స్ రద్దు చేయాల్సి ఉండగా ఎక్సైజ్ అధికారులు అవేమీ పట్టించుకోకుండా టెండరు నిబంధనలు బుట్టదాకల చేశారు. మద్యం పాలసీకి విరుద్ధంగా షాప్ యజమానులు, అధికారులు నిబంధనలను తుంగలో తొక్కడంతో మద్యం ప్రియులు ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నారు. చెప్పా పెట్టకుండా మద్యం ధరలు పెంచేయడంతో ప్రభుత్వానికి అపఖ్యాతి తప్పడం లేదు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ రోజుల ముందు మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి అన్నది అందరికీ తెలిసిందే. ఇదే అదునుగా మద్యం ప్రియులు బలహీనతను ఆసరాగా తీసుకుని ప్రభుత్వషాపు లైసెన్స్ దారులు బరితెగించి అధిక ధరలకు అమ్మి అధిక లాభాలతో దోపిడీ చేస్తున్నారని మద్యం వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు షాపులపై ఆకస్మిక దాడి చేసి అక్రమ అమ్మకాలు అరికట్టాలని వారు కోరుతున్నారు. ముమ్మిడివరం ఎక్సైజ్ ఎస్సై ముకురామ్‌ను ఈ సమస్య, ఆరోపణల పై వివరణ కోరగా ఎంఆర్పీ రేట్లకు మించి అమ్మ కూడదు అన్నారు. తనిఖీలు చేసి అధిక ధరలు అమ్మే షాపు లైసెన్స్ దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ మద్యం రేట్లు పెంచలేదన్నారు. ప్రస్తుతం వేరే డ్యూటీలో ఉండటంవల్ల తనిఖీలు ఆలస్యం అయ్యాయని ఆయన వివరణ ఇచ్చారు.

జనసేనలోకి బాదంపూడి మాజీ సర్పంచ్ సాయిబాబా

విశాలాంధ్ర- ఉంగుటూరు: కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివ ృద్ధి పథకాలకు ఆకర్షి తులై జనసేన పార్టీలోకి చేరామని బాదంపూడి మాజీ సర్పంచ్ యామల సాయిబాబా అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సాయిబాబా ఆయన తనయుడు యామల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది గ్రామస్తులు జనసేన పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షల్లో భాగంగా చేరికలు కొనసాగాయి. ఎమ్మెల్యే ధర్మరాజు జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివ ృద్ధి పథకాలు అమలు తీరు,ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విధానాలకు నచ్చి జనసేనలోకి వలసలు రోజు రోజుకి భారీ వస్తున్నాయన్నారని ధర్మరాజు అన్నారు . ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీకి కంచుకోట కాబోతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

"జీవన్ దాన్" పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండల కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ (పి.ఎం.పి) అసోసియేషన్ గురువారం ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా వైద్య అధికారి (డి ఎం అండ్ హెచ్ ఓ) ఎం. గీతా బాయ్, ఆంగ్ల నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ,, జీవన్ దాన్,, క్యాన్సర్, అవయవదాన పోస్టర్లను జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు పశ్చిమగోదావరి జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ అసోసి యేషన్ చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నదని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఎన్నో చేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సుభాన్, గణపవరం మండల సభ్యులు ఎన్. రంగ ప్రసాద్ పాల్గొన్నారు.

మేఘలాదేవికి సుబ్బలక్ష్మి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : స్థానిక అశోక్ నగర్ లోని నివాసముంటున్న కొత్తపల్లి సుబ్బలక్ష్మి కొన్ని సంవత్సరాల క్రితం తనకు నివాసం లేదని, అంగవైకల్యం ఉన్న తనకు పెన్షన్ రావటం లేదని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవికి తెలియ జేశారు. మేఘలాదేవి అప్పటి ఎమ్మెల్యే తో మాట్లాడి సుబ్బలక్ష్మికి గ ృహము , పెన్షన్ను మంజూరు చేయించారు. .మేఘలాదేవి చేసిన సాయానికి ప్రతి సంవత్సరం సుబ్బలక్ష్మి తను ఎక్కడున్నా ఏ పరిస్థితుల్లో ఉన్న మేఘలాదేవి ని కలవడానికి వస్తూ ఉంటారు. ఈరోజు న్యూ ఇయర్ సందర్భంగా మేఘాల దేవి కి శుభాకాంక్షలు తెలియజేయడానికి, తను నడవలేని పరిస్థితుల్లో ఉన్నా ఆటోలో వచ్చి ఆమెకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ పార్టీల నాయకులు, ఆమె అభిమానులు ఆమె స్వగ ృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుక

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయు డుకు వైసిపి కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలందరికి మంచి జరగాలంటూ జి. శ్రీనివాసనాయుడు ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంతో పాటుగా పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్ నాయుడు కు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.

మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రకాష్ రావు పాలెం గ్రామంలో గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలందరికీ మంచి జరగాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఐ పోలవరం : కొత్త సంవత్సరం 2026లో ముమ్మిడివరం నియోజకవర్గంలో ప్రజలు అందరికి ఆ దేవుడు ఏసుక్రీస్తూ దీవెనలు మెండుగా ఇవ్వాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. గురువారం నూతన సంవత్సరం మొదటిరోజుని పురస్కరించుకుని కొమరగిరి సుగుణపాల్ ఆర్‌జెయం మెమోరియల్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర ఆరాధన కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ప్రేమానంద్ పాల్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యేకు ప్రభువు పేరిట సంఘ విశ్వాసులు సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే అన్నారు. నియోజవర్గ ప్రజలకి సంక్షేమంలో, అభివృద్ధిలో అన్నివేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమరగిరి బుచ్చి కృష్ణంరాజు, సోసైటీ శ్రీనురాజు, గ్రామస్తులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం ప్రజల ఇంట వెలుగులు నింపాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కొత్తసంవత్సరం నియోజకవర్గంలోని ప్రజు ఇంట వెలుగులు నింపాలని రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు అన్నారు. ప్రత్తిపాడులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కన్నబాబు ఇంటి వద్ద నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ప్రముఖులు, ఉద్యోగులు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామన్నారు. అలాగే తాము వైస్ ఛైర్మన్‌గా ఉన్న గ్రామీణ పరిశ్రమల బోర్డులో యువతకు స్వయం ఉపాది పొందేందుకు గ్రామీణ పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తానన్నారు. కొత్త సంవత్సరంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన కోరారు. అనంతరం కూటమి నాయకులు, శ్రేణులు, ఉద్యోగుల తదితరులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. తనకు కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలిపినందుకు వచ్చిన వారందరికీ కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో సర్పంచులు అమరాది వెంకట్రావు, టి సుబ్బారావు, సుబ్బారెడ్డి సాగర్ ఛైర్మన్ ఇళ్ల అప్పారావు, వనపర్తి నాగేశ్వరరావు, రొంగల సత్తిబాబు, పంది దొరబాబు, సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్నదొర, ఎంపీడీవో కుమార్‌బాబు, ఏపీవో కుమారస్వామి, ఏపీఎం జి శ్రీనివాసరావు, వెలుగు సిసిలు వెంకట్ సత్యప్రసాద్, నూకరత్నం, డ్వాక్రా యానిమేటర్లు, గ్రామపంచాయితీ, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ శ్రేణులు పోలిశెట్టి శ్రీను, పల్లా గోపి, మిరియాల శ్రీను, మదినే స్వామి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పద్మశ్రీ నారాయణరావుకు అభిమానుల తాకిడి

నూతన సంవత్సరం వేళ వెల్లివిరిసిన ఆనందం, ఆత్మీయత

విశాలాంధ్ర - కాకినాడ : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు నివాసం అభిమానులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కిటకిటలాడింది. కొత్త సంవత్సరం వేళ ప్రజల ముఖాల్లో కనిపించిన ఆనందం, ఉత్సాహం, ఆశావాదం వేడుకలకు మరింత శోభనిచ్చింది. వివిధ రంగాలకు చెందిన నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిని తీసుకురావాలని ప్రతి ఒక్కరూ విజయం దిశగా అడుగులు వేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శాసన మండలి సభ్యురాలిగా తాను ఎప్పటికీ ప్రజల పక్షాన నిలుస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆమె సేవలను ప్రశంసిస్తూ ప్రజలతో ఏర్పరుచుకున్న ఆత్మీయ అనుబంధమే ఆమెకు లభించిన అపారమైన అభిమానానికి కారణమని పేర్కొన్నారు. సాధారణ ప్రజల నుంచి నాయకుల వరకూ అందరితో స్నేహపూర్వకంగా మమేకమయ్యే ఆమె స్వభావం నూతన సంవత్సర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజల హృదయాల్లో నిలిచిన శాసన మండలి సభ్యురాలిగా, సేవా భావంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావుకు లభించిన అభిమానుల తాకిడి నూతన సంవత్సరం వేళ ఆమె ప్రజల్లో ఎంతటి విశ్వాసం, ఆదరణ పొందుతున్నారో మరోసారి చాటిచెప్పాలి.

కాకినాడ సిటీ ప్రెస్‌క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా కాకినాడ సిటీ ప్రెస్ క్లాబ్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆరాజేష్, కార్యాదర్శి మోహన్, సభ్యులు కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, మోహన్ మాట్లాడుతూ గత ఏడాది కాలంలో క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని ఈ సంవత్సరం రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సిటీ ప్రెస్ క్లబ్ పేరిట కేలండర్ ముద్రించి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆవిష్కరించామని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాటిని అందజేశామని చెప్పారు. సభ్యులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు, కిర్లంపూడి : కిర్లంపూడిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుండి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గజమాల, బొకేలు, శాలువా వేసి ఘనంగా సత్కరించి గిరిబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముద్రగడ పద్మనాభం, గిరిబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు మాపై చూపిస్తున్న అభిమానానికి మీకు ఎప్పుడూ మేము రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంగూరి లక్ష్మీ శివకుమారి, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, బెహరా రాజ రాజేశ్వరి దొరబాబు, కాకి నాని, గౌతు వాసు, రామిరెడ్డి నాని, గుడాల వెంకటరత్నం, లింగంపల్లి శివకుమార్, జల్లిగంపల ప్రభాకరరావు, సుంకర రాంబాబు, బదిరెడ్డి గోవిందు, గొల్లపల్లి కాశి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్వచ్‌లీగ్ సిటీగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరం 2025వ సంవత్సరంలో దేశంలోనే ప్రతిష్టాత్మక స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డ్స్‌లో భాగంగా సూపర్ స్వచ్ అవార్డును అందుకోవటం ఎంతో గొప్ప విషయమని, ఈ సంవత్సరం కూడా విజయవాడను సూపర్ స్వచ్ లీగ్ సిటీలలో ఒకటిగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యతని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కాలుష్యాన్ని తగ్గించే దిశగా హరితాంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలని అన్నారు. రెడ్యూస్, రీ-యూస్, రీసైకిల్ పద్ధతులు పాటించాలని, ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, పర్యావరణహితమైన వస్తువులను వాడి సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించాలని అన్నారు. 2026లో కూడా విజయవాడను స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో ఉన్నతమైన స్థానంలో నిలబెట్టుకునేందుకు నగర ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నాం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించటంతో పాటు పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్‌ను మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. నగరంలలోని ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతున్నదీ లేనిదీ ప్రతి రోజు అధికారులు నిరంతర పర్యవేక్షణతో నిర్ధారించుకుంటున్నారని, ప్రత్యేకంగా కొండ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ ఎటువంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - విస్సన్నపేట : విస్సన్నపేటలో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు జరిగాయి. కొత్త సంవత్సర వేడుకలకు వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో విస్సన్న పేటకు ప్రజలు చేరుకోవటంతో ప్రధాన రహదారి రద్దీగా మారి, గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడ్డాయి. గ్రామంలోని పలు కూడళ్లలో సుమారు 200 బిర్యానీ పాయింట్లు, కేక్‌లు, మిఠాయిల దుకాణాలు ఏర్పాటు చేయటంతో గ్రామం రద్దీగా మారింది. రాత్రి 12గంటల సమయంలో చెదురుమదురు ఘటనలు మినహా, అవాంచనీయ సంఘటనలు ఏమీ జరగలేదు.

నూతన సంవత్సరంలో అందరికి శుభం కలగాలి : ఫాదర్ మైఖేల్

విశాలాంధ్ర - గుడివాడ : 2026నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభం కలగాలని భగవంతుడైన ఆ ఏసుప్రభువు చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజులు అన్నారు. బుధవారం అర్ధరాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తెరేసమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన నూతన సంరత్సర వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ప్రతాప్, దార రత్నభూషణ్‌లు, గుడ్‌మన్‌పేట విచారగురువు ఫాదర్ మందపాటి లూయిస్ రాజు, దేవకుమార్‌లు మాట్లాడుతూ గత సంవత్సరంలో బాదలు కల్గవచ్చు లేదా, అనందం కల్గవచ్చు అయిన వాటిని మర్చిపోయి ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖశాంతులు కలగాలన్నారు.